18వ వసంతం
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,6 నవంబర్ 2024 8 పేజీలు



# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏలూరు జిల్లా

**- మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాససింగ్ సెక్రటరీ అనితా ప్రవీణ్‌కు ఎంపీ పుట్టా మహేష్ వినతి**

**న్యూదిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు జిల్లా ను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలని అందుకు అవసరమైన నీరు,రోడ్డు,రైల్వే కనెక్టివిటీ, వ్యవసాయ ఉత్పత్తులు,వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు అన్నివిధాల సానుకూల పరిస్థితులు ఏలూరు జిల్లాలో ఉన్నాయని ఎంపీ పుట్టా మహేష్ కూమార్ ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిత ప్రవీణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకువారి కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం అనిత ప్రవీణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ గణనీయంగా పెరగడమే కాకుండా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి దోహదం చేస్తుందని ఎంపీఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయంపై ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటు వలన స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి వీలుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరి,గోధుమ, మొక్కజొన్న, చెరకు, పండ్లు, కోకో, పామాయిల్, కొబ్బరి,నిమ్మ, కూరగాయలు వంటి పంటలు సాగు చేస్తుండటం వల్ల తమ

- తరువాయి 2లో..

## కూళాయి తిప్పితే ప్రతి ఇంటిలో మంచినీరు రావాలి..



- మిగతా 4 లో..

### ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా

# అసైన్డ్ భూముల పరిశీలన

**- ఆర్డీఓలకు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అసైన్డ్ భూములు తదితర అంశాలలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని డివిజనల్ రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం భూపరిపాలనా ముఖ్యకమీషనరు జి.జయలక్ష్మి, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అసైన్డ్‌భూముల ప్రక్రియ వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ తనిఖీ, భూములకు సంబంధించి, ప్రజాసమస్యల

- తరువాయి 2లో..

## జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డిఐజి వెంకటలక్ష్మి

- మిగతా 5 లో..

## ఆపదలో ఉన్నవారికి చంద్రన్న ఆపన్న హస్తం : ఎమ్మెల్యే రోషన్

## తూర్పు,పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల



**- అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి - డిశంబర్ 5న పోలింగ్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** తూర్పు,పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సంబంధిత వివరాలను మీడియాకు డిఆర్‌ఓ విశ్వేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా,పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు.

- తరువాయి 2లో..

### ముగ్గురు అంతర్రాష్ట్ర

# మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు

**- రూ.17 లక్షల 50 వేల విలువైన 25 వాహనాలు స్వాధీనం**
**- జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** అంతర్రాష్ట్ర మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్నముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసిన కలిదిండి పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఏలూరుటుటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది.ముద్దాయిలు జలసాలతో అలవాటు పడి దొంగతనాలు చేస్తూ జలసాలు చేస్తున్న ముద్దాయి లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 25 మోటార్ సైకిల్ లను స్వాధీనపరుచు కున్నట్లు వాటివిలువ రూ.17లక్షల50వేల రూపాయ లు అనిజిల్లా ఎస్పీకె.ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు

- తరువాయి 2లో..

### స్త్రీ శిశు సంక్షేమశాఖ

# బలోపేతానికి కృషి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు స్త్రీ,శిశుసంక్షేమ శాఖలో వివిధ పోస్టులను కాంటాక్ట్ పద్ధతిలో భర్తీకి ఇంటర్వ్యూలను మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు, శిశువుల ఆరోగ్యానికి స్త్రీ, సంక్షేమ శాఖ కీలకపాత్ర పోషిస్తున్నదని అన్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం అందించడం, అంగన్వాడి పిల్లలకు ప్రత్యేక ఆహారాన్ని అందించడం, ఎదుగుదల, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారియందు ప్రత్యేకశ్రద్ధ కనబరచడం, వారికి అవసరమైన పౌష్టికాహారంతో పాటు వైద్య సదుపాయం అందించడం, గర్భిణీస్త్రీలు ప్రసవించే వరకువారి ఆరోగ్య బాధ్యతలను ఎప్పటి కప్పుడుతెలుసుకొనివైద్యసహాయంఅందేలా చూడటం, తదితర సేవలలు ఆశాఖ సిబ్బంది ద్వారా నిర్వహించడం

- తరువాయి 2లో..

# గోదావరి నది సమస్త జీవకోటిని కాపాడే నది



కొవ్వూరు, మేజర్ న్యూస్ : దక్షిణ భారతదేశంలోని అన్ని నదులు కంటే గోదావరి నది ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి పగడాల ఆనంద తీర్థచార్యులు అన్నారు. కార్తీక సోమవారం సందర్భంగా కొవ్వూరు గోష్పద క్షేత్రంలో సోమవారం రాత్రి గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద తీర్థ చార్యులు మాట్లాడుతూ గోదావరి నది సమస్త జీవకోటిని కాపాడే నదిగా ప్రాముఖ్యత చెందింది అన్నారు. గోదావరి విశిష్టతను ఈ క్షేత్రానికి ఇంత ప్రాముఖ్యత రావడానికి గల కారణాన్ని ఆయన వివరిస్తూ గౌతమ్ మహర్షి నడయాడిన నెలగా ఈ క్షేత్రం ప్రాముఖ్యత చెందిందన్నారు.ఈ క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 16 సంవత్సరాల నుండి హారతి కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి నది హారతి కార్యక్రమాన్ని గోష్పద క్షేత్రంలో నిర్వహించడం కొవ్వూరు ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు.రానున్న పుష్కరాలలో కొవ్వూరు గోష్పద క్షేత్రం యొక్క ప్రాముఖ్యతను దశదిశల వ్యాప్తి చెందేలా కృషి చేస్తానని అన్నారు. కార్తిక సోమవారం పురస్కరించుకుని అఖండ గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఈ హారతి కార్యక్రమానికి పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, వివిధ శాఖల అధికారులు, తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి హారతి కార్యక్రమాన్ని వీక్షించారు. తొలి కార్తిక సోమవారం కావడంతో కార్తీకమాసంలో మహాశివునికి ప్రీతికరమైన రోజు కావడంతో గోదావరి నదికి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా క్షేత్రంలో గోదావరి నదిలో పంటులను ఏర్పాటు చేసి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి విశిష్ట పూజలు నిర్వహించి గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించారు. దాస సాహితీ ప్రాజెక్ట్ భజన మండలి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు నిర్వహించారు. ఈ హారతి కార్యక్రమానికి సుమారు 5 వేల మంది భక్తులు వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు గోదావరి నదిలో పడవలపై గజతగాలను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ శాఖల సమన్వయంతో హారతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. హారతి కార్యక్రమానికి టిటిడి నెంబర్ అక్కిన ముని కోటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి,కంటమణి రామకృష్ణ,సూరపనేని చిన్ని,మద్దిపట్ల శివరామకృష్ణ, టీవీ.రామారావు, పరిమి రాధాకృష్ణ, పిల్లలమర్రి మురళీకృష్ణ,గాయత్రి వెంకటేశ్వరరావు భజన మండలి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమశాఖ బలోపేతానికి కృషి

మొదటిపేజి తరువాయి

జరుగుతుందన్నారు. ఒక వైద్యుని పోస్ట్ పార్ట్ టైం పద్ధతిలో, మహిళా ఆయాలు మూడు పోస్టులకు, కేసు వర్కర్ ఒక పోస్టుకు, సెక్యూరిటీ గార్డ్/నైట్‌గార్డ్ రెండు పోస్టులకు ఇంటర్వూలు నిర్వహించడం జరిగింది.ఎస్టీ కోటా క్రింద కేటాయించిన ఆయా పోస్టుకు ఎవరు దరఖాస్తు చేసుకోనందున ఆ పోస్టుకి ఇంటర్వూ జరిగియుండలేదన్నారు.ఈ పోస్టుకు మరల నోటిఫికేషన్ జారీచేసి బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా భర్తీఅయ్యే ఉద్యోగులు విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి మెరుగైన సేవలు అందించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. నియామక కమిటీ సభ్యులైన జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖఅధికారి బి.సుజాత రాణి,డిఎంహెచ్ఓ డా.డి.మహేశ్వరరావు, జిల్లా సాంఘికసంక్షేమశాఖ అధికారి కె.శోభారాణి, జువైనల్ జస్టిస్ బోర్ మెంబర్ డి.పద్మ, సిడబ్ల్యూసి మెంబర్ పి.వెంకట్ పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏలూరు జిల్లా

మొదటిపేజి తరువాయి

ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందని ఆమెకు వివరించారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని, తద్వారా గ్రామీణ ప్రాంత యువత వలస వెళ్ళడాన్ని తగ్గిస్తుందని ఎంపీ తెలిపారు. ఏలూరు ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు అవసరమైన ప్రోత్సాహకాలు,రాయితీలు,సహాయాన్ని అందించాలని, ఏలూరు జిల్లాను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మార్చడానికి పూర్తి సహకారం అందించాలని చేసిన విన్నపానికి కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి అనిత ప్రవీన్ సానుకూలంగా స్పందించారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు చేయడానికి ఆమె హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసైన్డ్ భూముల పరిశీలన

మొదటిపేజి తరువాయి

పరిష్కారవేదికకు సంబంధించిన అర్జీలు, కుల ధృవీకరణ పత్రాల జారీ అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సమీక్షించి దిశా, నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్‌పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి పెండింగ్ అంశాలపై దృష్టిసారించాలని తెలిపారు. ప్రతి అంశాన్ని పూర్తి అవగాహనతోచేపట్టి అర్హులైన వారందరికి న్యాయం చేకూర్చాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలపై వచ్చే ప్రతి అర్జీని పూర్తిగా అవగాహన చేసుకొని పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## ముగ్గురు అంతర్రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు

మొదటిపేజి తరువాయి

వెల్లడించారు. పూతి ప్రసాద్ ఏలూరు,నడిపూడి అప్పల నాయుడు బంగారు వారి చెరువుగట్టు, పాలకొల్లు, వెస్ట్ గోదావరి జిల్లాప్రస్తుతం సబ్బులవారి వీధి,చివర ఏలూరులో ఉంటున్నట్లు వివరించారు.గుడిసె నాగాంజనేయులు అనే ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి మొత్తం 25 మోటార్ సైకిళ్ళ ను స్వాధీనం చేసుకొన్నామని వెల్లడించారు. వాటి మొత్తం విలువ రూ.17 లక్షల 50 వేలని వివరించారు.ముద్దాయి లలో పూతి ప్రసాద్ పై గతంలో ఏలూరు, హనుమాన్ జంక్షన్, తాడేపల్లిగూడెం, తణుకు పోలీస్ స్టేషన్ లలో పలు దొంగతనం కేసులు నమోదు అయ్యి సదరు కేసులలో అరెస్టు కాబడి జైలులో కూడా ఉన్నాడని ఎస్పీ వెల్లడిం చారు.మరొక ముద్దాయి నడిపూడి అప్పల నాయుడు గతం లో ఏలూరు మోటార్ సైకిల్ షోరూంలోమెకానిక్‌గాపనిచేసినట్లు వివరించారు. కలిదిండి పోలీస్ స్టేషన్లో నాలుగు కేసులు,తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ ఒకకేసు ముదినేపల్లి ఒకే కేసుకైకలూరు పోలీస్ స్టేషన్ సంబం ధించిన ఒక కేసుభీమవరం రూరల్ సంబంధించి ఒక కేసులో ఏలూరు వన్ టౌన్ సంబంధించి ఒక కేసులో ఏలూరు టూ టౌన్‌కు సంబంధించిన 16 కేసులలో మొత్తం 25 మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నామ న్నారు.మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు ఏలూరు డిఎస్పి శ్రీ డి.శ్రావణ్ కుమార్, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వైవి రమణ, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ బిరవికుమార్,ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కలిదిండి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు. అని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసి మోటార్ సైకిళ్ల ను రికవరీ చేసిన విషయంపై ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు తో సత్కరించారు.

## తూర్పు,పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

మొదటిపేజి తరువాయి

నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుంద న్నారు.అదే రోజు నుంచి నవంబరు 18వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. డిశంబరు 5న పోలింగ్, డిశంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమగోదావరి ఉమ్మడిజిల్లాల్లో ఎన్నికల కోడ్అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండాక్ట్ ను(ఎంసిసి) అమలు చేయడం జరుగుతుందన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదుకు నేడే తుది గడువు

– పలు పార్టీల నాయకులతో అధికారుల సమావేశం



పిఠాపురం, మేజర్ న్యూస్ : తూర్పు–పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితా నందు ఓటరుగా నమోదు చేసుకొనుటకు నేడు అనగా ఆరవ తారీకు చివరి తేదీ అని సంబంధిత అధికారులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సదరు విషయమై అన్ని రాజీయపార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు మొదలగు వారితో ది. 05 నవంబర్2024 తహసీల్దారు సమావేశం ఏర్పాటు చేశారు. తూర్పు–పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితా నందు ఓటరుగా నమోదు చేసుకొనుటకు ది. 30 సెప్టెంబర్2024న పబ్లిక్ నోటీసును జారీ చేయడమైనదని, సదరు తూర్పు–పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితా నందు ఓటరుగా నమోదుకు అగుటకు ది.06 నవంబర్ 2024తో గడువు ముగియనున్నదని, ధరఖాస్తుకు ఆఖరు తేది. 06 నవంబర్ 2024తో ముగుస్తున్నందున అర్హులైన పట్టభద్రులు సంబంధిత తహశీల్దారు/ ఎం.పి.డి.ఓ / మున్సిపల్ కార్యాలయములలో గాని లేదా ఆన్ లైన్ గాని నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనదని, దరఖాస్తు చేసుకొన్న ప్రతి దరఖాస్తుపై విచారణ చేసి, అర్హత వున్న దరఖాస్తుదారుని పేరు ఓటర్ల జాబితాలో పొందుపరచబడునని పేర్కొన్నారు. ఈ సమావేశ ములో తెలుగుదేశం పార్టీ నుండి వెంకన్న, జనసేన నుండి పి. రఘు, బీజేపీ నుండి అల్లుబోయిన సూరిబాబు, కాంగ్రెస్ నుండి సాయిరాం, వైఎస్ఆర్సీపీ నుండి బి. రాంకీ బాబు, సిపిఐ నుండి కొనేటి రాజు, ఉపాధ్యాయ సంఘాల నుండి కే. రాజబాబు, పిఆర్టి యు టి. శ్రీనివాస్, పి.వి.రెడ్డి, ఆనంద్ కుమార్, యుటిఎఫ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను అందరూ గౌరవించాలి

– పిఠాపురం జనసేన నాయకులు బిఎన్ రాజు



పిఠాపురం, మేజర్ న్యూస్ : మన సంస్కృతి, సాంప్రదాయాలను అందరూ గౌరవించాలని పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్ రాజు అన్నారు. నాగుల చవితి పండుగ సందర్భంగా... బి.యన్ రాజు కుటుంబంతో కలిసి నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పండగ సందర్భంగా... ఆయన స్వగ్రామమైన పిఠాపురం మండలం వెల్దుర్తి గ్రామంలో సకుటుంబ సపరివార సమేతంగా, కనుల విందుగా పుట్టలకు పూజలు చేసి, కర్పూర హారతులు పట్టి నాగేంద్ర స్వామికి పుట్టలో పాలుపోసి చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా... మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, మరియు జన సేన నాయకులు బి ఎన్ రాజు మాట్లాడుతూ... మన దేశం సంస్కృతి సాంప్రదాయాలకు నెలవని, ఆ సంస్కృతి సాంప్రదా యాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, పాటిస్తూ మానవ జన్మను సార్థకం చేసుకోవాలని ఆకాంక్షించారు. జనసేన అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంస్కృతి సాంప్రదా యాలను పాటించే వ్యక్తని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ... ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్నడూ ముందుంటానని తెలిపారు.

# మహిళా ప్రయాణి కులను తమ కుటుంబసభ్యులుగా భావించాలి

## – ఆటో డ్రైవర్లకు ఎస్ఐ శుభశేఖర్ హితవు



అగిరిపల్లి,మేజర్‌న్యూస్:ఆటోలలో ప్రయాణికులు ఏదైనా వస్తువు మర్చిపోయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియ చెప్పాలని, మహిళలు ఆటలలో ప్రయాణించే సమయాలలో ఎటువంటి ఆకతాయిలు వేధింపులకు గురి కాకుండగా ఆటోడ్రైవర్లు మహిళలను మీ కుటుంబ సభ్యులకు భావించివారికి రక్షణ కల్పించాలని ఎస్ఐ శుభశేఖర్ తెలిపారు. మంగళవారం నూజివీడు డిఎస్పి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ప్రయాణ సాధనాలలో ఎక్కువగా ఉపయోగించేది ఆటోలే అని,మండల కేంద్రం అగిరిపల్లికి వివిధ గ్రామాల నుంచి ప్రయాణ సాధనాలుగా ఉపయోగిస్తున్న ప్రయాణికులను ఆటోలో పరిమితికి మించి అనుమతిం చరాదని, ఆటోలను నడిపే సమయంలో వేగం లేకుండా,సురక్షితముగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలని కోరారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తుల కదలికలుగాని, అనుమానాస్పద వ్యక్తుల వివరాలను డయల్ 112 కు గాని,అగిరిపల్లి ఎస్ఐ ఫోన్ నెంబర్ 94407 96444 కు సమాచారం అందించవలసిందిగా ఆటో డ్రైవర్లకు ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీ నుండి సహస్ర దీపాలంకరణ సేవ



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో ఈనెల 9వ తేదీ నుండి "సహస్ర దీపాలంకరణ సేవ" నూతనముగా ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈవో డి వి ఎస్ మూర్తి తెలిపారు. ఈ సేవ 16వ తేదీ శనివారం నుండి అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి శనివారం సాయంత్రం ఏడు గంటలకు సేవలో పాల్గొనవచ్చునని సహస్ర దీపాలంకరణ సేవ లో పాల్గొనే భక్తులు 500 రూపాయలు రుసుము చెల్లించవలెనని సేవలో పాల్గొనవచ్చునని. శాశ్వత విరాళంగా 500 రూపాయలు చెల్లించి పది సంవత్సరాల కాలం లో ఏదైనా ఒక శనివారం రోజున సేవ జరిపించుకొనవచ్చునని ఈ సేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి దర్శనము ఏర్పాటు చేసి అనంతరం శ్రీవారి శేష వస్త్రము,కండువా, రవిక, పసుపు, కుంకుమ, పటిక బెల్లం చిప్స్, ఇవ్వనున్నట్లు తెలిపారు.

## జంగారెడ్డిగూడెం డివిజన్‌లో 59 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### అందుబాటులో గోనే సంచులు : ఆర్డిఓ ఎం.వి.రమణ

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: రైతులనుండి ధాన్యంకొనుగోలు కోసం జంగారెడ్డిగూడెం డివిజన్ లోని 10 మండల్లాల్లో 59 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ ఎం.వి. రమణ తెలిపారు. ఆయా రైతు సేవాకేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. రైతులు వరికోతల అనంతరం రైతు సేవాకేంద్రాల్లో నమోదుచేసుకొని తేమ 17శాతం లోపు ఉండేలా చూసుకొని తమ ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకోవాలని కోరారు. గ్రేడ్-ఎ ధాన్యాన్ని క్వింటాలకు రూ.2320 సాధారణ రకం ధాన్యానికి రూ.2300లు పొందవచ్చని తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలంలో 14, కొయ్యలగూడెం 10, బుట్టాయిగూడెం5,జీలుగుమిల్లు 3,కుక్కునూరు4,పోలవరం 6, వేలేరుపాడు 2,కామవరపుకోట 4, ద్వారకాతిరుమల 6, టి.నర్సాపురం మండలంలో 5, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## మలసానికుంటలో కోడి పందాల స్థావరంపై దాడి




ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: మండలంలోని మలసానికుంట గ్రామంలో కోడి పందాలు ఆడుతున్న సమాచారం మేరకు కోడి పందాల స్థావరంపై మంగళవారం ఉదయం ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తన సిబ్బందితో దాడి చేశారు. కోడి పందాలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.13,800లు నగదును స్వాధీనపరుచుకున్నాని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని ధర్బరేవు రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఈఈ అనిల్ కుమారి మాట్లాడుతు వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు అయిన పురుగు మందుల వాడకం, కలుపు యాజమాన్యం గురించి,వరిలో ఎరువుల యజమాన్యం గురించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ-పంట చేసుకున్న ప్రతి రైతు సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఎక్నోలెడ్జ్మెంట్ తీసుకోవాలని కోరారు.రైతులు మాట్లాడుతు దర్బరేవు మురుగు కాలువ వల్ల పంట పొలాల్లో మురుగు మీరు ఎక్కువగా ఉండుటవల్లపంట సాగుచేయ లేక పోతున్నామని దర్బరేవు ఈస్ట్,వెస్ట్ కొక్కిరేరు సమస్యను పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ. పవన్ కుమార్ రెడ్డి, నల్లూరి సూర్యనారాయణ, గంటసాల సూర్యనారాయణ, గొర్ల బంగారయ్య వేజర్ల అనంత లక్ష్మి తదితరులు, పాల్గొన్నారు.

## కైకలూరులో జరిగే జాబ్ మేళా రద్దు

కైకలూరు,మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (స్కిల్ హబ్),కైకలూరులో ఈ నెల7న నిర్వహించబోయే జాబ్ మేళను యం.ఎల్.సి ఎలెక్షన్ కోడ్ కారణంగా రద్దు చేయడం జరిగింది. అని ఏలూరు జిల్లా నైపుణ్యభివృద్ధిసంస్థ ఇన్చార్జి కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మండలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు



నర్సాపురం,మేజర్‌న్యూస్:మండలంలోనిలక్ష్మణేశ్వరం, లిఖితపూడి, చిన మామిడిపల్లి తదితర గ్రామాల్లో నాగుల చవితిఘనంగా నిర్వహించారు. శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ సందర్భంగా భక్తుల భారీ సంఖ్యలో హాజరై పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈవోచాగంటి సురేష్ నాయుడు ఆలయ సిబ్బంది ఎం.రమేష్ తదితరులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పడిపూజ



మండవల్లి,మేజర్‌న్యూస్: మండలంలోని లోకుమూడి ఏలూరు రోడ్డులో గల శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం రాత్రి శ్రీ అయ్యప్పస్వామి వారి పదునెట్టాంబడి పడిపూజ, భజన అత్యంత వైభవంగా జరిగింది. చెందిన బచ్చు నాగ వెంకట మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పడిపూజ కన్నుల పండువగా జరిగింది. వివకానంద గురుస్వామి,హరిబోల్ గురుస్వామి,అప్పారావు గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ పండితుడు ప్రసన్నకుమార్ శర్మ కేరళ సంప్రదాయ పద్ధతిలో అయ్యప్పస్వామి పదునెట్టాంబడి పూజ నిర్వహించారు. పలువురు ఆలపించిన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వందలాది మంది మాలదారులు, భక్తులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గోపి మూర్తి విస్తృత ప్రచారం



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్: ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఫ్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపిమూర్తిమంగళవారం మండలం లోని పలు విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘ కాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. 1998లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా నియమితులైన గోపి మూర్తి 2023నుండి స్కూల్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం అత్రిలి మండలం కొమ్మర జిల్లా పరిషత్ హై స్కూల్లో పనిచేస్తున్నారు.

ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ఎన్నో ఉద్యమాలలో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీలో నిలిచారు. డిసెంబర్ నెలలో ఎన్నిక జరగనుంది.

మంగళవారం మండలంలో సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల హెచ్ఓడిలు ఇతరులతో సమావేశమై బలపరచవలసినదిగా అభ్యర్థించారు. ఆయనతో పాటు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయరామ రాజు, పోలిశెట్టి కృష్ణకుమారి, జిల్లా గౌరవాధ్యక్షులు మారెళ్ళ మార్కండేయులు, నర్సాపురం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్వి సత్యనారాయణ, ఎస్అజయ్ కుమార్,గౌరవ అధ్యక్షులు పి.శాంసన్, మొగల్తూరు మండల అధ్యక్షులు కృష్ణమోహన్,మాణిక్యాలరావు, నంబూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో పనిచేసే మహిళా డాక్టర్లు, కార్మికుల భద్రతపై త్వరలో నివేదిక





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆసుపత్రులలో పనిచేసే మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికులకు సురక్షితమైన పని వాతావరణాన్ని, రక్షణను కల్పించాల్సిన బాధ్యతను సంబంధిత ఆసుపత్రి ఉన్నతాధికారులు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా రక్షణ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా పోలీసు ఏఆర్ డిఎస్పీ వి.జి.శ్రీహరి చెప్పారు. ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికుల రక్షణ పరిశీలనకై నియమించిన కమిటీ సభ్యులు మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భద్రతా ఆడిట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీహరి మాట్లాడుతూ కోల్ కత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచార, హత్య ఘటన అనంతరం అటువంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా 100పడకల పైన గల ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు,కార్మికులకు ఏర్పాటుచేసిన రక్షణ చర్యలపై భద్రతా ఆడిట్ నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ ని నియమించారని, ఈ సందర్భంగా ఆసుపత్రిలో నియమించిన ప్రైవేట్ రక్షణ సిబ్బందిని కలిసి వివరాలను, వారి సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలోనికిఅనవసరంగా వచ్చే ఆకతాయిలను కనిపెట్టాలని, ముఖ్యంగా రాత్రి సమయాలలో ఆసుపత్రిలోని వచ్చే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఆసుపత్రిలోని ప్రవేశిస్తే వెంటనే ఆసుపత్రి ఉన్నతాధికారులకు లేదా 112 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలియజేయలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా అవుట్ సోర్సింగ్ విధానంలో నియమించే రక్షణ, ఇతర సిబ్బంది నియామక సమయంలో వారి గత చరిత్రను పరిశీలించి,మంచి నడవడిక కలిగిన వారిని మాత్రమే విధులలోనికితీసుకోవాలని ఆసుపత్రిఇంచార్జి సూపరింటెండెంట్‌కు సూచించారు. జిల్లా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ షియాజీ, కమిటీ సభ్యులు డివిజినల్ పౌర సంబంధాధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, డా.పద్మజారాణి,డా.వి.శారద,డా.షేక్‌హఫీజా,కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయకుమార్ రాజు,రాధాకృష్ణ, శేషుకుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం డిఎస్పీ శ్రీహరి కమిటీ సభ్యులతో కలిసి ఏలూరులోని ఆంధ్రా ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో మహిళా వైద్య సిబ్బంది రక్షణకు తీసుకుంటున్న చర్యలు, సిసి కెమెరాలు పనితీరు, మహిళా వైద్య సిబ్బంది విశ్రాంతి ప్రదేశాలు, తదితరాలుపరిశీలించి,మహిళా వైద్య సిబ్బందికి తీసుకోవలసిన రక్షణ చర్యలపై ఆసుపత్రి సిబ్బందికి సూచనలు చేశారు.

## హెచ్‌ఎంలు పాఠశాలను, విద్యార్థులను స్వంతం చేసుకోవాలి

: జెడి నాగమణి



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ప్రధానోపాధ్యాయులు తాము పనిచేస్తున్న పాఠశాలను, తోటి ఉపాధ్యాయులను,ఇతరసిబ్బందిని,విద్యార్థినీ, విద్యార్థులను స్వంతంచేసుకోవడం ద్వారా, నూటికి నూరు శాతం ఫలితాలు రాబట్టవచ్చని విద్యాశాఖ జోన్ 2రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి అన్నారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో రాష్ట్ర కోర్డినేటర్ బి. శ్రీనివాస్, ఐఎఎస్ సంకల్పముతో పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలప్రధానోపాధ్యాయులకు మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో గల హీల్ పారడైజ్ స్కూల్ ఆవరణలో మంగళవారం నిర్వహిస్తూన్న సైకిల్ 2 స్కూల్ లీడర్ షిప్ శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిలబస్ ను నిర్దేశిత సమయంలో పూర్తిచేయాలని, దివ్యాంగ బాలలను ఇతర విద్యార్థులతో సమంచేయాలనీ,వారిపై ప్రత్యేక శ్రద్ధచూపాలని, వెనుకబడిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, విద్యార్థినీ లకు మంచి స్పర్శ - చెడు స్పర్శ పై అవగాహన కల్పించాలని, బాలలను మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని సూచించారు. ఆరు రోజుల నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని సీమాట్ -సమగ్ర శిక్ష రాష్ట్ర డైరెక్టర్ వి. మస్తానయ్య ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పలువురు ఎంఈఓలు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విధానంలో కొత్త ఒరవడి

### - నరాల్లో రక్తం గడ్డ కడితే నూతన వైద్య విధానంలో అరికట్టవచ్చు : డా.ప్రభాకర్






**భీమవరం,మేజర్‌న్యూస్:** వైద్యవిధానంలో కొత్త ఓరవడి,నరాల్లో రక్తం గడ్డ కట్టే విధానాన్ని నూతన వైద్య విధానంలో అరికట్టి నయం చేయవచ్చునని, రోగిని ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించవచ్చునని యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. భీమవరం హర్ష డయాబెటిక్ హాస్పటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

గతంలో నరాల్లో రక్తం గడ్డ కట్టడం వల్లషుగర్ ఉన్న రోగికాళ్ళు తొలగించావాల్సి వచ్చేదని,అక్యూట్ ప్రాక్సిమల్ డివిటితో కూడిన పల్మనరీ ఎంబోలిజం (విటిఈ)కు కొత్త చికిత్స విధానాలతో సమస్యను అరికట్టవచ్చని అన్నారు. ఈ వైద్యం ఇటీవలే వచ్చిందని, దీనిపై ప్రభుత్వం కూడా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇదే సమస్యపై 41 సంవత్సరాల పవన్ రాజు అనే రోగి కుడి కాలు నొప్పి, వాపుతో నడవడంలో ఇబ్బంది వంటి సమస్యలతో జూన్ 2న సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లోని వాస్కులర్ సర్జరీ విభాగంలో చేరారని తెలిపారు.అతనికి ప్రభాకర్,డాభవిన్,ప్రపర్యవేక్షణలో చికిత్స అందజేశామని అన్నారు. పేషంట్‌కు ఎండోవెనస్ విధానం ద్వారా మెకానికల్ థ్రోంబెక్టమీ (బ్లడ్ క్లాట్ రెమూవల్) చికిత్స చేయడం జరిగిందని,ఈ చికిత్స చేయడం వల్ల చాలావరకు ప్రాణాంత కరమైన గడ్డలు తొలగిపోయి ప్రాణాలకు ప్రమాదం తప్పిందన్నారు.

చికిత్స తర్వాత 2రోజులకు పేషంట్‌డిశ్చార్జ్ చేయబడ్డాడని,సరైనరోగ నిర్ధారణ, ముందస్తు రెఫరల్ సరైన చికిత్స కారణంగా పేషంట్ తన జీవితాన్ని కాపాడుకోవడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో రోగిపవన్ రాజు, సురేష్ గడ్డం, స్వామి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కూళాయి తిప్పితే ప్రతి ఇంటిలో మంచినీరు రావాలి

**- వెంపలో రూ 37.95 లక్షలతో మైక్రో పిల్టర్, రూ 72 లక్షలతో పైపు లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**





**భీమవరం,మేజర్‌న్యూస్:** ట్యాప్ తిప్పితే ప్రతి ఇంటిలో మంచినీరు రావాలని,శివారు ప్రాంతానికి మంచినీటిని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం వెంప గ్రామంలో సుమారు రూ 37.95 లక్షలతో జల జీవన్ మిషన్ లో భాగంగా మైక్రో పిల్టర్ ను ప్రారంభించగా,సుమారు రూ 72 లక్షల పైపు లైన్ పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కింద రూ 38 లక్షలతో మైక్రో పిల్టర్ ను, సుమారు రూ 72 లక్షలతో 3800 మీటర్ల పైపు లైన్ లకు శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలోనే అన్ని పనులను పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు రావాలని, దానిలో భాగంగానే మైక్రో పిల్టర్ ను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజేటి రాజేశ్వరి,ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహ రాజు, ఎంపీటీసీ చీలకపాటి కుమారి,ఉప సర్పంచ్ కలిదిండి చిన బంగార్రాజు, కలిదిండి రామ చంద్రరాజు, కట్టా నాగేశ్వర్రావు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్‌రాజు,ఎండివో గంగాధర్, తహశీల్దార్ రవి రాంబాబు,కౌరు పృథ్వి శంకర్,వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, టీడీపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## విత్తన రైతులకు కంపెనీల నుండి అగ్రిమెంట్లు ఇప్పించాలి

**- అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలి**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలని, మొక్కజొన్న విత్తన రైతులకు కంపెనీల నుండి అగ్రిమెంట్ ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆగిరిపల్లిలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని పలు రైతాంగ సమస్యలను చర్చించి తీర్మానం ఆమోదించారు.ముఖ్యఅతిథిగావిచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంఘం చేసిన ఆందోళన ఫలితంగా మొక్కజొన్న విత్తన రైతులకు విత్తన కంపెనీలు అగ్రిమెంట్స్ ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులుప్రకటన ఇవ్వడం, సమావేశాలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే నేటికీ చాలా కంపెనీలు రైతులు అగ్రిమెంట్స్ ఇవ్వడం లేదన్నారు. రైతులకు అగ్రిమెంట్స్ ఇవ్వని కంపెనీలపై తగు చర్యలు చేపట్టాలని కోరారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా విత్తన రైతులకు కనీస ధరలునిర్ణయించి, అమలు చేయాలని, కంపెనీల నుండి సబ్సిడీపై పురుగు మందులు, ఎరువులు అందించాలన్నారు.

వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విత్తన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం అన్నదాతలకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అన్యాయమని విమర్శించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, మండల కార్యదర్శి చాకిరి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి





**– బాధ్యతలు స్వీకరించిన రూరల్ పంచాయితీ కార్యదర్శి చిటికెన సత్యనారాయణ**

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు రూరల్ పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలుచేపట్టిన చిటికెన సత్యనారాయణను పలువురు అభినందించారు. చిరు సత్కారం చేశారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు,ఈ.సందర్భంగా గ్రేడ్ వన్ కార్యదర్శి సత్యనారాయణ (సత్తిబాబు) మాట్లాడుతూ రూరల్ పంచాయతీ పరిధిలో 9 ప్రాంతాలు ఉన్నాయి అన్నారు. మంచినీరు, పారిశుద్ధ్యం, రహదారులు, ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తారని అన్నారు. టిడిపి మండల కార్యదర్శి పాముల రజనీ కుమార్ మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన కార్యదర్శి 27 గ్రామపంచాయతీలలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ 5 సంవత్సరాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. టిడిపి నాయకులు దొడ్డ ఏడుకొండలు మాట్లాడుతూ పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ కు ఎంత అయితే బాధ్యత ఉందో, పాలకొల్లు రూరల్ సెక్రెటరీకి సత్తిబాబుకు అంతే బాధ్యత ఉందన్నారు. సచివాలయ, పంచాయతీ సిబ్బంది కలిసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. పాలకొల్లు రోడ్లు పంచాయితీ పట్టణంలో విలీనం అయినప్పటికీ పూర్తిగా కానందున పంచాయతీ నిధులు 15 ఫైనాన్స్, ఎన్ఆర్‌జిఎస్, జల మిషన్ నిధులు రావడంలేదని అన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బుజ్జి,లక్ష్మీ, కార్యదర్శి వేదాల పవన్, మహిళా పోలీస్ రాజకుమారి, సచివాలయ సిబ్బంది, జక్కంపూడి రాంబాబు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం రద్దు చేయాలి




**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల భారాలను తక్షణం రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీల భారాలను తగ్గించాలని, 6వేల కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని, విద్యుత్ చార్జీల భారాలను తగ్గించే వరకు పోరాడుతామని,నినాదాలను చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు వరదలతో, విష జ్వరాలతో, కరువులతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి సమయంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై చార్జీలు సర్దుబాటు చార్జీలతో వేల కోట్ల రూపాయల అదనపు భారాలను మోపడం దారుణమని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ప్రజలపై కొత్తగా వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరిన్ని భారాలు మోపే దిశగా చర్యలు తీసుకుంటుందని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకం పై 6,072 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని మోపుతుందని విమర్శించారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చారని, అందులో భాగంగా ప్రజలపై భారం పడుతున్న నిత్యవసర వస్తువు ధరలను తగ్గిస్తామని, అందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాట తప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబీ,ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, కె.కృష్ణమాచర్యులు, ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, ఏరియా కౌన్సిల్ సభ్యులు ఉప్పులూరి రవి,గొల్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మీ, భవాని, దత్తు, కళ్యాణ్, వినోద్, ప్రభాకర్, సాయి, గంగా, హేమ కుమారి,లత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్మ దృష్టికి నర్సాపురం సమస్యలు

**– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పివిఆర**



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ దృష్టికి నరసాపురంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు (పివిఆర్) తీసుకువెళ్లారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా ప్రజల చిరకాల వాంఛ వశిష్టవారధిని గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రోప్ బ్రిడ్జి బీడ్ టెక్నాలజీతో నిర్మించాలని కోరారు. మంగళవారం పట్టణంలోనిఆయన నివాసంలో సూర్య ప్రతినిధితో మాట్లాడారు.

నరసాపురం రైల్వే స్టేషన్ ఆధునికరణ చేయడంలో భాగంగా చిన మామిడిపల్లిలోని రైల్వే గేటును మూసివేసారని,దీనివల్ల నరసాపురం నుండి భీమవరంవెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గేటు దగ్గర అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

నరసాపురం కోటిపల్లి రైల్వే లైన్ త్వరితగతిన పూర్తి చేయాలని, వందే భారత ఎక్స్ప్రెస్ను చెన్నై విజయవాడ నుండినరసాపురం పొడిగించాలని కోరారు.బెంగళూరు నరసాపురం వారానికి ఒకసారి నడిచే రైలును రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు. నర్సాపురం మచిలీపట్నం రైల్వే లైను పూర్తి చేసి కోస్టల్ కారిడార్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలుమెరుగుపరచి బ్యాటరీ కార్లు ఏర్పాటు చేయాలని పివిఆర్ కోరారు. సమస్యలు పరిష్కారం కోరుతూమంత్రికి వినతిపత్రం అందించినట్లు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డిఇఓ వెంకటలక్ష్మి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరుజిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులైన ఎం.వెంకటలక్ష్మి మంగళవారంస్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డిఇఓ ఎం.వెంకటలక్ష్మీకు అభినందనలు తెలియజేశారు.

## నాగుల పుట్ట వద్ద పూజలు నిర్వహించిన రెడ్డి అప్పలనాయుడు



ఏలూరు,మేజర్‌న్యూస్: నాగుల చవితి సందర్భంగా మగళవారం చెంచుల కాలనీలో ఉన్న నాగుల పుట్ట వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి,జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. ఈ సందర్భంగా పరమేశ్వరుడు, నాగేంద్రుని చల్లని దీవెనలు, ఆశీస్సులు, కరుణకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

.అనంతరం స్థానిక 3వ డివిజన్ పాండురంగ థియేటర్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాసం తొలిమంగళవారం శుభ సందర్భంగా శ్రీ దాసాంజనేయ స్వామి వారికి 1.లక్షా 8 తమలపాకులతో అర్చన కార్యక్రమము నడిపూడి ఈశ్వరరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. శ్రీ దాసాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆహ్వానం మేరకుఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

## ఆపదలో ఉన్నవారికి చంద్రన్న ఆపన్న హస్తం : ఎమ్మెల్యే రోషన్



**ఏలూరు,మేజర్‌న్యూస్,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌చేపంపిణీ కార్యక్రమం జరిగింది. రూ. 14, లక్షల 54 వేల 516 రూపాయలు చెక్కులు అందజేశారు. మీకు కష్టం ఎదురైనప్పుడు మీకుటుంబాన్ని పెద్ద కొడుకుగా ఆదుకుంటా. మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు మేలు చేయాలనే ప్రభుత్వ సంకల్పం.ఏ వ్యాధితో ఎవరూ బాధపడకూడదు.ఎంత ఖర్చైనా ప్రభుత్వం వెనుకాడ బోదు. మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వ సంకల్పం.ప్రజా శ్రేయస్సు కూటమి ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. చింతలపూడి మండ లంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాధిత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఆపన్న హస్తం అందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాణసంచా పేలుడు ఘటన బాధితులకు ఎమ్మెల్యే చంటి సహాయం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** దీపావళి పండుగ రోజు ఏలూరు తూర్పువీధిలో జరిగిన అనుకోని దుర్ఘటనలో గాయాలపాలై బాధితులుగా మారిన ఆరుగురికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగవారం నిర్వహించిన కార్యక్రమంలో తూర్పువీధి పేలుడు ఘటనలో బాధితులకు పార్టీ ప్రకటించిన ఆర్ధికసాయాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి అందించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. బాధితులు గోపిశెట్టి సురేష్, కె.సత్యనారాయణ, కురుళ్ళ శ్రీనివాస్,ఎస్‌కె ఖాదర్, దేవరకోండ సతీష్, ఎండీ ఖాన్‌లు కొలుకున్న అనంతరం ఎమ్మెల్యే చంటిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికీ 20వేల రూపాయల ఆర్ధికసాయాన్ని ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దీపావళి రోజు జరిగిన ఘటన అత్యంత బాధాకరమన్నారు. ఘటనలో గాయాల పాలైన వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటూ, వారికి ఆర్ధిక భరోసాను ప్రకటించిందన్నారు.

అందులో భాగంగానే గాయపడిన వారికి ఒక్కొక్కరికి 20వేల రూపాయల ఆర్ధికసాయం అందించామని, అందులో ఒకరి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు కూడా ఆలోచన చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఈడా మాజీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పోలమరశెట్టి గోపాలకృష్ణ,మోతికి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## 8న కామవరపుకోటలో బికేఎంయు సమావేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌వ్యవసాయకార్మిక సంఘం, (బి కే యంయు) జిల్లా సమితి విస్తృత సమావేశం ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కామవరపుకోటలో జరుగుతుందని బికేఎంయు ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు కుంచే వసంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఈనెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కామవరపుకోటలో ద్వారకాతిరుమల వెళ్లే రోడ్లో గ్రోమోర్ ఎరువులు కొట్టు బిల్డింగు పై భాగంలో జరుగుతుందని వారు పేర్కొన్నారు. సమావేశం నిర్వహణ, ఏర్పాట్లు మండల సిపిఐ కార్యదర్శి టీవీఎస్ రాజు బి కే యం యు జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పర్యవేక్షిస్తున్నారని వారు తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లాలో భూ పోరాట కేంద్రాలను గుర్తించిభూఆక్రమణ ఉద్యమాలతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామాలలో గుర్తించడం జరుగుతుందన్నారు.

# 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



ఏలూరు,మేజర్‌న్యూస్: తమ డిమాండ్లు పరిష్కరించాలని ఏలూరు జిల్లా 104 సిబ్బంది పోతునూరు పిహెచ్‌సి ఎంఓకి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3నెలలుగా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుంది అని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనం వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్,డి.ఈ.ఓకు జి.ఓ నెంబర్ 7ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని కోరారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో 104 సంఘ కమిటీ సభ్యులు పి.విజయ్ భూషణ్ డ్రైవర్ కె.నరేష్ బాబు పాల్గొన్నారు.

# 8 మంది కోడిపందాల రాయుళ్ల అరెస్టు



కైకలూరు,మేజర్ న్యూస్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాంబాబుకు రాబడిన సమాచారం మేరకు గోనెపాడు గ్రామంలో కోడిపందాలు వేస్తున్న వారిని రైడ్ చేసి 8 మంది వ్యక్తులను పట్టుకున్నారు. రెండు కోడిపుంజులు, రెండు కోడికత్తులు,8 సెల్ ఫోన్స్ దొరకగా, సదరు వ్యక్తులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో రూ. 1,31 కోట్లు విలువైన 515.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఇంతవరకు రూ. 1.31 కోట్లు విలువైన 515.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసినట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మీ తెలిపారు. మంగళవారం చింతలపూడి తదితర ప్రాంతాల్లో పర్యటించామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 2024-25 ఖరిఫ్ పంట కాలమునకు సంబంధించి 250 రైతు సేవా కేంద్రాలను ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో కనీన మద్దతు ధర ఆనగా క్వింటాలుకు కామన్ రకమును రూ 2300 మరియు గ్రేడ్ ఏ రకమును రూ 2320 చొప్పున ధాన్యమును విక్రయించుటకు అస్తక్తి గల రైతులు వారి సమీపములోని రైతు సేవా కేంద్రమును సంప్రదించినచో ప్రభుత్వం వారి నియంమించబడిన సిబ్బది స్వయంగా కళ్ళాల వద్దకు వచ్చి రైతులు పండించిన ధాన్యమును పరిక్షించి నియమ నిభంధనల ప్రకారం ఉన్నచో కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైసు మిల్లుకు తరలించిన 48 గంటల లోపే రైతు యొక్క అధార్ అనుసంధానిత బాంకు ఖాతాలో ధాన్యం సోమ్ము జమ చేయుటకు అవసరమగు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

### నేడు మందులపై జి.ఎస్.టి ఎత్తివేత కోసం

# విజయవాడలో ధర్నా



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజలకు అత్యవసర మందులపై జి.ఎస్.టిని ఎత్తివేయాలి,ఫార్మా రంగంలో పనిచేస్తున్న మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని ఈ నెల 7వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ సేల్స్ మెడికల్ రిప్రజెంటిటీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి వి ఎన్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక సి ఐ టి యు కార్యాలయంలో యూనియన్ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా రంగంలో సేల్స్ రిప్రజెంటిటీసుకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అత్యవసర నిత్యవసర మందులు ధరలు అందుబాటులో ఉండేలాగా మందులపై జి.ఎస్.టిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు మందుల కంపెనీలు భారత ప్రభుత్వం మెడికల్ యూనియన్ తో ట్రై ప్రాక్సిక కమిటీని నడపాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ సాధనకై దేశీయత పిలుపులో భాగంగా మన రాష్ట్ర రాజధాని విజయవాడలో ధర్నా చౌక్ వద్ద నవంబర్ 7వ తేదీన మహా ధర్నా చేపట్టడం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. ఈ ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు బివి సత్యనారాయణ,ఉమా మహేష్ వేణు తదితరులు పాల్గొన్నారు,

# నేటితో ముగియనున్న పట్టభద్రుల ఓటర్ల నమోదు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితా నందు ఓటరుగా నమోదుచేసుకునేందుకు ఈనెల 6వ తేదీ బుధవారంతో గడువు ముగుస్తున్నందున అర్హులైన పట్టభద్రులు వెంటనే సంబంధిత తహశీల్దారు, ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాల్లోగానీ, లేదా ఆన్ లైన్లో గానీ నమోదు చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు తెలిపారు. ఆన్ లైన్ ధరఖాస్తుదారులు ధర్యాప్తు అధికారి ఇంటికి వచ్చినప్పుడు ఆన్ లైన్ ధరఖాస్తుపై సంతకం చేసి మరియు గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన డిగ్రీ ధృవపత్రం సహకరించాలని ధరఖాస్తుదారులను కోరారు.

అర్హులైన ధరఖాసు దారులు వారి గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన డిగ్రీ ధృవపత్రం కాపీ నకలు సమర్పించినచో సరిపోవునని వారి పదవ తరగతి, ఇతర విద్యకు సంబంధించిన ధృవపత్రాలు అవసరంలేదని స్పష్టం చేశారు.

# శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## మేయర్ నూర్జహాన్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సర్వశక్తులు కలిగిన శివుని ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కార్తీక మాసం, నాగుల చవితి పండగ సందర్భంగా పవర్ పేట శివాలయంలో నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులు మంగళవారం ఉదయం పంచామృత అభిషేకాలు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా నెల రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో శివలింగానికి పంచామృత అభిషేకాలు చేస్తామన్నారు. ఈరోజు దీపావళి కావడంతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి కూడా పంచామృ తాభిషేకాలు నిర్వహించామ న్నారు.

ప్రజల్లో భక్తి భావం పెరిగి దేవాలయాలు రద్దీగా మారాయి అన్నారు. కార్తీక మాసం నెల రోజులు శివాలయాల్లో శివనామస్మరణంతో మారు మోగుతున్నాయన్నారు. అయ్యప్ప, వివిధ స్వాముల మాల ధరించి దీక్షలు తీసుకున్నవారిసంఖ్య పెరిగిం దన్నారు. ప్రజల్లో భక్తి భావం పెరిగే కొలది శాంతి సౌభ్రాతత్వం పెరుగుతుందని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యపై మక్కువ చూపాలి



## - ఎమ్మెల్యే డా కామినేని

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు సాంకేతిక విద్యపై మక్కువ చూపాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌అన్నారు.ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ దొడ్డపనేని బాబురావు గత 3 ఏళ్లుగా పాఠశాలలో పదవ తరగతిలో 500 పైబడి మార్కులు వచ్చిన వారికి ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌చే ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డపనేని బాబురావు 1960లో ఈపాఠశాలలో చదివి ఉన్నత స్థితికి వెళ్లి విద్యార్థులను సాంకేతిక విద్యలో ఉన్నత ప్రమాణాల్లో తీర్చిదిద్దేందుకు పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి,పేద విద్యార్థులకు పలు సహాయ సహకారాలు అందించడం అభినందనీ యమన్నారు. 11 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఒకొక్కరికి 5 వేలు నగదు అందజేసారు. అనంతరం వడాలి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ పాఠశాలలో టెన్త్‌లో 500 మార్కులు పైబడి సాధించిన వారికి వచ్చే విద్యా సంవత్సరం నుండి ల్యాబ్ టాప్ లు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,నాయకులు కోడూరు శేషుబాబు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్త నాగబాబు , ఎన్నారైల బృందం ఐ.ఎస్ రాజు ,గుమ్మడి రామకృష్ణ,కానూరి శేషుబాబు, నన్నపనేని నాగేశ్వరరావు, బొర్రాగాంధీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ ,ప్రభుదాస్ ,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రభుత్వాలు సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలి

## - డిపిఆర్ఓ ప్రిన్సిపాల్ అండ్ జెడ్పి సిఇఓ కె.యస్.యస్.సుబ్బారావు




**ఏలూరు,మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలు మండల పరిషత్ లు, జిల్లా పరిషత్ లు వంటి స్థానిక ప్రభుత్వాలు అభివృద్ధికి సమర్ధవంతమైన ప్రణాళికలే దోహదపడుతున్నాయని అందుకు కావలసిన నిధులు పొందాలంటే సమగ్రమైన ప్రణాళిక లను క్షేత్రస్థాయిలో రూపొందించు కోవాలని డిపిఆర్ఓప్రిన్సిపాల్, జెడ్పి సిఇఓ కె.యస్.యస్.సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఏలూరు నందు మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా తరగతులను జెడ్పి సిఇఓ కె.యస్.యస్. సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలను, మౌలిక సదుపాయాలను ప్రజల ద్వారా గుర్తించి ప్రజలద్వారానే ప్రణాళికలను రుపొందించుకొనే అవకాశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని అందుకు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలతో మమేకమై ప్రజా ప్రణాళికలను 20 25 –26 వార్షిక సంవత్సరానికి సమర్ధవంతంగా సమర్పించాలని సుబ్బారావు శిక్షణార్థులను కోరారు. ఈ శిక్షణా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 5 వతేదీ నుండి 8 వ తేదీ వరకు జరుగుచున్నాయని గ్రామపంచాయతీల అభివృద్ధికి మండల పరిషత్ పురోభివృద్ధికి జిల్లా సమగ్రాభివృద్ధికి ఈ ప్రణాళికలే దిక్సూచి అని అందుకు అత్యంత ప్రాధాన్యత నివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర పరిశీలికులు ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ జి.రమణ ఉద్ఘాటించారు. డిఆర్‌డిఏ పిడిఆర్ విజయరాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి సమగ్రమైన ప్రణాళికలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామ స్థాయిలో మహిళలకు జీవనోపాధులు కల్పిస్తూ అమలులో ఉన్న ప్రభుత్వ పథకాలు ద్వారా అందరికి అవకాశము కల్పించుట ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్, భీమవరం డిఎల్‌డిఓ వై.దోసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని శాఖలలోని వనరులను ముందుగా గుర్తించి వాటిని అమలు చేయుటకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయముతో స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు గ్రామీణాభివృద్ధి కొరకు ప్రణాళికలను రచించుకోవాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజా ప్రణాళికా రచనలో అన్ని వర్గాల స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలనీ ఇందుకు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రణాళికపై క్షేత్రస్థాయిలో మంచి అవగాహన కల్పించ వలసిన భాద్యత స్థానిక సంస్థల అధికారులు, ప్రజా ప్రతినిధులు పై ఉందని అనురాధ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రజా పరిషత్ డిప్యుటీ సీఈవో కె.భీమేశ్వర్, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం జిల్లా ట్రైనింగ్ మేనేజర్ గుర్రాల ప్రసంగి రాజు, విస్తరణ శిక్షణ కేంద్రం సమన్వయ కర్త చక్రపాణి రావు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని డిఎల్‌డిఓ లు,డిఎల్‌పిఓలు 25 మండలాల నుండి ఎంపిడిఓ లు విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తత

## : సీఐ యు.జె. విల్సన్,ఎస్ఐ సుధీర్

**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** స్థానికడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ప్రిన్సిపాల్ బెజవాడరాణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ యు.జె.విల్సన్ పాల్గొని సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.

అలాగే వర్క్ ఫ్రం హెూం అంటూ కొందరు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నా రని, యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ,సీవీవీ నెంబర్లు,పాస్వర్డ్ఎవ్వరికి తెలియజేయ రాదన్నారు. మాదవ ద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మీకుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.గుర్తు తెలియని వారికి వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దని ఎస్సై సుధీర్ సూచించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని



చెప్పి మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది,పాఠశాలఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లు, విద్యార్థులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రిస్టియన్,మైనార్టీల సంక్షేమానికి కృషి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బహుజన సేన ప్రథమ వార్షికోత్సవం ఆహ్వాన కరపత్రములను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం,బహుజన సేన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 26వ తారీకు సాయంత్రం 6 గంటలకు స్థానిక 3వ డివిజన్ నవాబుపేటలో ఏర్పాటు చేసిన బహుసేన సేన ఆహ్వాన కరపత్రాలను ఎమ్మెల్యే బడేటి చంటి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరికీ మంచి జరిగే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రిస్టియన్,మైనార్టీ ప్రజలు సామాజిక సాంస్కృతిక ఆర్థిక రంగాల్లో పైకి ఎదగాలనేది నా ఆకాంక్ష అని అన్నారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబి మాట్లాడుతూ బహుజన సేన ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని ముఖ్య అతిది బడేటి చంటి చే వృద్ధులకు చీరలు,దుప్పట్లు, వికలాంగులకు వస్త్రదానం,చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, మత్తే కుమార్, అర్జా రవికుమార్,జాలా బాలాజీ మావూరి పరమేశ్వరరావు,జంగం సురేష్ బాబు తాటిపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ఉద్యమ కేసులు ఎత్తివేయాలి

## – జిల్లా ఎస్పికి ఉమ్మడి ప.గో.జిల్లా జెఏసి నేతల వినతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పి కొమ్మి శివ ప్రతాప్ కిషోర్ ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెఏసి చైర్మన్ చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి 2022లో సీపీఎస్ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు పై గత ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివే యాలని,అదే విధంగా కేస్‌కు సంబంధించి ప్రాసిక్యూషన్ విత్ డ్రావెల్‌ను ఫైల్ చేసి కోర్ట్‌కు సమర్పించాలని కోరారు. ఎస్పి స్పందిస్తూ,కేసులు పూర్వపరాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని జె ఏ సి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జెఏసి అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఆర్ ఎస్ హరనాథ్.. యూటీఫ్ జిల్లా అధ్యక్షుడు ముస్తాక్ అలీ,పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి గగులోతు కృష్ణ,డీటీఫ్ అధ్యక్షుడు ఆదినారాయణ, సీపీఎస్ ఉద్యోగుల సంఘ నాయకుడు కె.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# మద్యం సేవిస్తున్న వ్యక్తులకు కౌన్సిలింగ్



**నూజివీడు,మేజర్ న్యూస్:** డిఎస్పి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ ,ఆగిరిపల్లి ఎస్సై శుభశేకర్ ఆగిరిపల్లిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు.